కార్పొరేట్ ఆస్పత్రుల అధిక వసూళ్లను అరికట్టాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మాట్లాడుతున్న షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : ప్రయివేట్, కార్పొరేట్ ఆస్పత్రులలో ఓపెన్ హార్ట్ సర్జరీ, అపెండిక్స్ ఆపరేషన్లకు ఆఫర్ల పేరుతో నిరుపేదల వద్ద రూ.లక్షలు వసూలు చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుపై, ప్రయివేట్ ఆస్ప త్రుల ఫీజు వసూళ్ల తీరుపై ప్రభుత్వం తరపున పర్యవేక్షణ అధికారులు నియమించి పేదలను కాపాడాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా శుక్రవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సిఎం చంద్రబాబు నాయుడు పేదలకు ఎమ్మెల్యేల ద్వారా సహాయం అందిస్తున్నారని, లేకుంటే మరింత మంది ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడేదన్నారు. మెరుగైన వైద్య సేవల కోసం పేద ప్రజలు ఆస్తులు, ఇండ్లు అమ్ముకోవాల్సిన దుస్థితి ప్రస్తుతం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రుల అధిక వసూళ్లను కట్టడి చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అస్తవ్యస్థంగా కూరగాయల మార్కెట్

- నడిరోడ్డుపై అన్‌లోడింగ్, స్కూటర్ల స్టాండ్
- కొనుగోలుదారులకు తప్పని తిప్పలు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

జిల్లా కేంద్రమైన రాయచోటిలో కూరగాయల మార్కెట్ పరిసరాలు అస్తవ్యస్థంగా తయారయ్యాయి. మార్కెట్ ముందుబాగంలో నడిరోడ్డుపై ఆకుకూరల విక్రయాలు, ఎదురుగా కూరగాయలు తీసుకువచ్చిన వాహనాల నుండి అన్‌లోడింగ్, లోడింగ్, ఆ ప్రక్కనే తోపుడు బండ్లపై కూరగాయల విక్రయాలు, ఆ మధ్యలోనే ఆటోస్టాండు, అటు పక్కనే దారిపొడవునా ద్విచక్రవాహనాల పార్కింగ్‌తో పాటు జంతువుల సంచారంతో మార్కెట్ ప్రాంతం గందరగోళంగా ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు కూరగాయల కొనుగోలుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది.

కొన్ని దశాబ్దాలుగా పట్టణంలోని వీరభద్రాలయం ఎదురుగా ఉన్న 50 సెంట్ల స్థలంలో కూరగాయల మార్కెట్‌ను నిర్వహిస్తూవస్తున్నారు. రూ.లక్షలు ఖర్చుచేసి రూములను నిర్మించి నప్పటికీ వాటిని వ్యాపారులకు కేటాయించడంలో అధికారులు అంతులేని అలసత్వం ప్రదర్శిస్తున్నారు. చాలామంది వ్యాపారులు తమకు కేటాయించిన ప్లాట్‌ఫాంలపైనే వ్యాపారులు నిర్వహిస్తున్నారు. మరి కొందరు కాంప్లెక్స్ ప్రహరిగోడ ముందు భాగంలో నడిరోడ్డుపై ఆకుకూరల దుకాణాలు నడుపుతున్నారు. ఈ దుకాణాల ఎదురుగానే కూరగాయల మండీల వ్యాపారులు తాము వాహనాలలో తీసుకువచ్చిన, సరుకును లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తుంటారు. అటు ప్రక్కనే కొందరు వ్యాపారులు తోపుడు బండ్లపై వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇంకొందరు చిరువ్యాపారులు రోడ్డుపై కూర్చుని విక్రయాలు జరుపుతున్నా రు. మార్కెట్‌కు వచ్చిన కొనుగోలు దారులు సైతం స్థలాభావంతో నడిరోడ్డుపైనే నిలిపి వేస్తున్నారు. మరి కొందరు ఆటోల డ్రైవర్లు అక్కడే ఆటోలు నిలుపుకుంటుండడం జరుగుతోంది. ఇవన్నీ చాలవన్నట్లు వ్యా పారులు రోడ్డుపై పడవేసే కూరగాయలు, ఆకుకూరలను తినేందుకు పశువులు సైతం ఇష్టారాజ్యంగా తిరుగుతూ ఉంటాయి. ఈ గందరగోళ పరిస్థితుల్లో ప్రజలు కూరగాయల కొనుగోలుకు నానాతంటాలు పడుతుంటారు. ఈ తతంగమంతా దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిచెందిన వీరభద్రాలయానికి దైవ దర్శ నం కోసం విచ్చేసిన కన్నడ భక్తులకు తీరని ఇబ్బందిని కలిగిస్తోంది. ఇదే సమయంలో ఎంఈఓ కార్యాలయానికి వెళ్ళే ఉపాధ్యాయులకు, మార్కెట్ ఎదురుగా ఉన్న ఉర్దూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులకు తీవ్ర ఇక్కట్లకు గురిచేస్తోంది. ఇప్పటికైనా పోలీసులు, మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మార్కెట్ పరిసరాల్లో నెలకొన్న గందరగోళ పరిస్థితులను నివారి ంచాలంటూ పట్టణవాసులు కోరుతున్నారు.

తాత్కాలిక రేకుల షెడ్డుల కింద నిర్వహిస్తున్న మార్కెట్ సముదాయం

నడిచి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంది

కూరగాయల కొనుగోలుకు నడచి వెళ్ళేందుకు కూడా ఇబ్బందిగా ఉంది. రోడ్డుపైనే తోపుడుబండ్లు, ఆటోలు, సైకిల్ మోటార్లు, జంతువుల సంచారం ఇబ్బందిని కలిగిస్తోంది. అధికారులు వెంటనే సమ స్యను పరిష్కరించాలి.

- సుబ్రమణ్యం, స్థానికుడు, రాయచోటి.

రోడ్డుపై దుకాణాలు ఖాళీచేయించాలి

గాంధీబజారు నుండి కూరగాయల మార్కెట్‌కు వెళ్ళే ప్రధాన రహదారిపై తోపుడు బండ్లను, కూరగా యలు, ఆకుకూరల దుకాణాలను వెంటనే ఖాళీచేయించాలి. ఇదే సమయంలో అస్తవ్యస్థంగా పార్కు చేసే స్కూటర్లను క్రమపద్ధతిలో నిలిపేలా చూస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

- అమీర్‌అలీ, స్థానికుడు, రాయచోటి.

సమస్యను వెంటనే పరిష్కరించాలి

మార్కెట్ ముందుబాగంలో నెలకొన్న అస్తవ్యస్థ పరిస్థితులను వెంటనే చక్కదిద్దడం ద్వారా పరిష్కరించాలి. ఎంఇఒ కార్యాలయంకు వెళ్ళే ఉపాధ్యాయులకు, అక్కడే ఉన్న ఉర్దూపాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మున్సిపల్, పోలీసు అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాలి.

- సిబాతుర్ రహిమాన్, ఉపాధ్యాయుడు, రాయచోటి.

జిఎస్‌టిపై ప్రజల్లో అవగాహన పెంచాలి

- కలెక్టర్ నిశాంత్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాశక్తి-రాయచోటి

సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా జిఎస్‌టి తగ్గింపు వల్ల చేకూరి లబ్ధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయం నుండి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ సూపర్ జిఎస్‌టి, సూపర్ సేవింగ్స్, ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా భూసేకరణ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వర్షపాతం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 2017లో జిఎస్‌టి అమలులోకి తీసుకొచ్చిన తర్వాత ఈ నెల 22వ తేదీ నుండి జిఎస్‌టి స్లాబులను కేవలం రెండు స్లాబులకు తగ్గించిందని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.8 వేల కోట్ల ఆదాయం తగ్గుతుందని తెలిపారు. ఈ నగదు ప్రజల చేతుల్లోకి వెళుతుంద న్నారు. జిఎస్‌టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు ప్రభుత్వం సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసేలా అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాలు నిర్వహించబడుతుందని ఒక్కొక్క వారంలో వివిధ అంశాలను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు అక్టోబర్ 19న కమ్యూనిటీ దీపావళి జరుపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలకు చేరువయ్యేలా వివిధ కార్యక్రమాలను చేయాలన్నారు. ప్రధానమంత్రి కుసుం కార్యక్రమంపై సమీక్షిస్తూ జిల్లాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి భూసేకరణలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాబోయే కొన్ని రోజులపాటు రాష్ట్రంలో వర్షపాతంపై సమీక్షిస్తూ కలెక్టర్లు అందరూ వర్షపాతం ఎక్కువగా నమోదయ్య చోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రోయాక్టివ్‌గా చర్యలు చేపట్టాలని ఉండాలని పేర్కొన్నారు. ప్రజల నుండి అభిప్రాయ సేకరణపై సమీక్షిస్తూ మహిళలపై నేరాలు జరగకుండా చూడాలని, పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, మాదకద్రవ్యాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలని, అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించాలని, మున్సిపల్ సేవలు ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ జిఎస్‌టి రేట్ల తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే లబ్దిపై ఈ నెల 25 నుండి అక్టోబర్ 19 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా మున్సిపల్ సేవలు, పోలీసు సేవలు జరగాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఒ మధు సూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

పిసిసి అధ్యక్షులు షర్మిలకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి : జిల్లాలో మామిడి పంట ఎక్కువగా సాగులో ఉందని, నాలుగేళ్లుగా పంట దిగుబడి, గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్, ఎపి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుగ్గన పల్లి సురేంద్రారెడ్డి శుక్రవారం ఆంధ్రరత్న భవన్‌లో పిసిసి అధ్యక్షులు షర్మిలను కలసి వినతిపత్రం అందజేశారు. మామిడి పంట దెబ్బతిని సుమారు నాలుగు నెలలు గడుస్తున్నా క్రాప్ ఇన్సూరెన్స్ వస్తుందనే నమ్మకం లేదని తెలిపారు. జిల్లా లో అధికంగా టమోట, బొప్పాయి సాగులో ఉందని సరైన ధరలు లేక దళారుల చేతిలో నిత్యం రైతులు మోసపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గానికి ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం వద్ద చేపట్టిన కూటమి పగ- రైతన్న దగా నిరసనలో పాల్గొ న్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకర్, రాష్ట్ర వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి, నాయకులు చెన్నకృష్ణ, నరేష్, గిరి, నాయక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉప కులపతి యువరాజ్

'మిట్స్'లో విద్యార్థి ప్రతినిధుల ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె

మిట్స్ యూనివర్సిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ విద్యార్థి ప్రతినిధులను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ మిట్స్ ఎస్ఎసి విద్యార్థుల నాయకత్వం, సృజనాత్మకత, సహకారాన్ని పెంపొందించేందుకు ఒక డైనమిక్ వేదికగా పనిచేస్తుందని తెలిపారు. క్యాంపస్‌లోని వివిధ క్లబ్‌లు, కౌన్సిల్‌లు, సాంస్కృతిక, సాంకేతిక, సామాజిక కార్యక్రమాలను సమన్వయం చేసే ప్రధాన సంస్థ ఇదేనని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు తమ నాయకులను ఎంపిక చేసుకోవడం, నాయకత్వ లక్షణాలు, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధి పెంపొందించడంలో ఎంతో ముఖ్యమని చెప్పారు. కొత్తగా ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, వారు దార్శనికత, నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వర్తించి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ ఎన్నికల్లో వి.హర్షవర్ధన్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ప్రెసిడెంట్‌గా, జయరాంరెడ్డి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా, మహేష్ సెక్రటరీగా, కృపాంజలి జాయింట్ సెక్రటరీగా, అఖిలేశ్వరి ట్రెజరర్‌గా ఎంపికయ్యారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.రెడ్డి హేమంతా, నవీన్, షాయిజ్ అహమ్మద్ పాల్గొన్నారు.

నేడు జాతీయ స్థాయి నాతియా కవిసమ్మేళనం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్: రాయచోటిలోని గఫారియా ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 27న జాతీయ స్థాయి నాతియా నిర్వహించనున్నట్లు ముషాయిరా కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్ హాషిమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 27న రాత్రి 9 గంటల నుండి ముషాయిరా మొదలవుతుందని ఉర్దూ భాషాభిమానులు, మహమ్మద్ ప్రవక్త అభిమానులు అందరూ ఈ ముషాయిరా లో విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కవి సమ్మేళనానికి కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి ప్రముఖ ఉర్దూ, స్థానిక కవులు పాల్గొంటారన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-పీలేరు: స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం పట్ల ప్రజలందరికీ అవగాహన ఎంతో అవసరమని వైద్యాధికారులు తెలిపారు. పీలేరు మండలం, బాలంవారిపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో శుక్రవారం రేగళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం మహిళలకు గర్భాశయ, నోరు, రొమ్ము కేన్సర్‌లకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రేగళ్ళు పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ రాధా మాధవి, డాక్టర్ సుబ్రమణ్యం, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ శైలజ మహిళలకు గర్భాశయ, నోరు, రొమ్ము కేన్సర్ సమస్యలపై అవగాహన కల్పించి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు మధుమేహం, రక్తపోటు పరీక్షలు కూడా చేసి మందులు పంపిణీ చేశారు. క్షయ వ్యాధికి, కిశోర బాలికల్లో అనీమియ సమస్యం గుర్తించడానికి కూడా స్క్రీనింగ్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమ్మ, మాజీ సర్పంచ్ సురేంద్రారెడ్డి, డిప్యూటీ హెచ్ఇ కృష్ణమ్మ, క్షయ వ్యాధి పరిశీలకులు బి.మోహన్, ఆరోగ్య పరిశీలకులు రోజా మణి, చిన్నప్ప, ఆరోగ్య సహాయకులు బి.మనోహర్, శివ ప్రసాద్ బాబు, ఎంఎల్‌హెచ్‌పిలు నాగ ప్రణీత, కవిత, అమ్మాజీ, సుస్మిత, నందిని పాల్గొన్నారు.

ముందస్తు వైద్య పరీక్షలతో వ్యాధుల నియంత్రణ సాధ్యం

ప్రజాశక్తి-పీలేరు: ముందస్తు వైద్య పరీక్షలతో వ్యాధుల నియంత్రణ సాధ్యమని తలుపుల పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ శ్రీగిరీష తెలిపారు. శుక్రవారం పీలేరు మండలం, గూడరేవుపల్లిలో నిర్వహించిన స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఆరోగ్య పరిక్షలు, అవగాహన కార్యక్రమాలు, మందుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, కేన్సర్లు, లాంటి దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యకర ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ధూమపానం మానేయడం లాంటి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. శరీరంలో అనారోగ్యకర కొత్త మార్పులు ఏవైనా చోటు చేసుకున్నప్పుడు, రోగ నిర్ధారణకై వైద్య నిపుణులను సంప్రదించాలని ప్రజలకు హితోపదేశం చేశారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు, ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం : వైసిపి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రజా సమస్యలపై పోరాడేందుకు వైసిపి ముందు వరుసలో ఉంటుందని మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం మండలంలోని వేంపల్లిలో మస్జిద్-ఎ-సిద్దిక్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ మేరకు స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి వైసిపి పోరాటం చేస్తుందని, ప్రజలందరూ మద్దతిచ్చి ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హులకు ఏమాత్రం అన్యాయం జరిగినా సహించమన్నారు. ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అల్లాబకాష్, రహీమ్ సాబ్, ఇనాయతుల్లా, యూనస్, నూర్ మొహిద్దీన్, జబివుల్లా, ఖిజార్ ఖాన్, జైనుద్దీన్, సత్తార్, ఫక్రుద్దీన్, యాసిన్, అబ్దుల్లా, రియాజ్, ఫయాజ్, నాసిర్, నవాజ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

పరిశుభ్రతలో కార్మికుల పాత్ర కీలకం

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని టిడిపి నాయకులు, మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఆరోగ్యవంతులైనప్పుడే పట్టణాన్ని శుభ్రంగా ఉంచగలుగుతారని చెప్పారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను విడుదల వారీగా మరికొన్నింటిని ఏర్పాటు చేస్తామన్నారు. వైద్య శిబిరాలను సద్వి ని యోగం చేసుకోవాలని కోరారు. ఇటీవలే రాయచోటిలో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో అస్తవ్యస్తంగా తయారైన డ్రెయినేజీలను యథాస్థితికి తీసుకురావడంలో మున్సిపల్ కార్మికుల కృషిని ఆయన ప్రశంసించారు. కార్మికుల మెరుగైన వైద్యం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మీప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవితో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

జగన్‌పై బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ప్రజాశక్తి-పీలేరు

అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమరనాథ్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీలో హుందాగా వ్యవహరించాల్సిన బాలకృష్ణ చౌకబారు వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. పార్టీలపై విద్వేషాలు ఉన్నంత మాత్రాన తన స్థాయి మరిచి ఇలా వ్యవహరించడం శోచనీయమన్నారు. ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలి కానీ, సభలో లేని వ్యక్తి గురించి ఇలా మాట్లాడటం తగదని హితవు పలికారు. ఇప్పటికైనా బాలకృష్ణ తన తప్పు తెలుసుకుని తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెబితే మంచిదన్నారు.

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు మేలు :'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజలకు భారీ మేలు చేకూరిందని టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు దుకాణదారులతో ఆయన ముచ్చటించి జిఎస్‌టిపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మేలుకోసమే జిఎస్‌టి తగ్గించినట్లు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, నిత్యావసర ధరలతో పాటు మోటార్ వాహనాలు, వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు, మరెన్నో వస్తువులపై జిఎస్‌టి తగ్గడంతో వినియోగం పెరుగుతోందన్నారు. ప్రజలు, వినియోగదారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు మేలు చేస్తామని, కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుకాణదారుడితో మాట్లాడుతున్న చమర్తి

క్రీడాకారులతో కొండూరు శరత్ కుమార్‌రాజు

క్రీడలతో ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : క్రీడలతో ఆత్మవిశ్వాసంతో పాటు ఆరోగ్యం చేకూరుతుందని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్‌రాజు తెలిపారు. మండల పరిధిలోని మదనగోపాలపురం రోడ్డులోని క్రీడమైదానంలో 26వ తేదీ నుంచి 2వ తేదీ వరకు నిర్వహించనున్న ఎం.జి.పురం క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 14 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. ఒకొక్క జట్టు 10 ఓవర్లు ఆడుతారాని, విజేతలకు రూ.30 వేలు, రన్నర్స్‌కు రూ.15 వేలు నగదు బహుమతి అందజేస్తున్నామన్నారు. ఎం.జి.పురం క్రికెట్ నిర్వాహకులు మాట్లాడుతూ విజేతలకు రూ.30 వేలు కొండూరు శరత్ కుమార్ రాజు స్పాన్సర్ చేశారన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించేందుకు సహకరించిన కొండూరు శరత్ కుమార్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆర్థిక విద్యపై అతిథి ఉపన్యాసం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్, కోటక్ సెక్యూరిటీస్ ప్రాయోజకత్వంతో యువ పౌరుల కోసం ఆర్థిక విద్య అనే అంశంపై శుక్రవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్యూరిటీస్ మార్కెట్ ట్రైనర్ ఎస్ఇబిఐ, పిఇఎస్ యూనివర్సిటీ బెంగళూరు ప్రొఫెసర్ జె.మూర్తి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మూర్తి విద్యార్థులకు షేర్ మార్కెట్లు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్లు, సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్లు, పెట్టుబడుల్లోని ప్రమాదం, లాభ సంబంధం, పెట్టుబడుల విభజన, ప్రాథమిక మరియు ద్వితీయ మార్కెట్లు, సెబీ పాత్ర వంటి అంశాలను సులభమైన ఉదాహరణలతో వివరిస్తూ ఆర్థిక సాక్షరత అవసరాన్ని చర్చించారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి స్టాక్ ట్రేడింగ్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్, సురక్షిత పెట్టుబడులు వంటి విషయాలపై తమ సందేహాలను వ్యక్తం చేశారు. ప్రతి ప్రశ్నకు సమగ్ర సమాధానం ఇస్తూ డాక్టర్ మూర్తి చిన్న మొత్తంలోనైనా క్రమబద్ధమైన పెట్టుబడులు ప్రారంభించడం భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వానికి దారితీస్తుందని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆర్థిక విద్య ప్రాధాన్యతపై అవగాహన పెరిగిందని, ఇది వారిని భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పెట్టుబడిదారులుగా తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని మేనేజ్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ టి.నవనీత పేర్కొన్నారు. ఈ ఉపన్యాసానికి మేనేజ్‌మెంట్ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెడికల్ సీట్ల పెంపు పట్ల హర్షం

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

ప్రభుత్వ వైద్య కళాశాలలో రూ.15,034 కోట్లు ఖర్చు చేస్తూ 10 వేలమెడికల్ సీట్లు పెంచడంతో పాటు పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పనకు కేంద్ర మంత్రివర్గం నిర్ణయించడం పట్ల రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యుడు వై విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీట్ల పెంపు, మెరుగైన వసతుల కల్పన వల్ల వైద్య విద్య సామర్థ్యం పెరిగి ఎక్కువ మంది స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వస్తారన్నారు. అన్ని ప్రభుత్వ వైద్యశాలలో ఆ మేరకు కొత్త విభాగాలు ప్రవేశపెట్టడానికి వీలవుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేటీకరణ చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నిలుపుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందడం విచారకరం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రయివేట్ పరం చేయకుండా చూడడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. ఎపి ప్రభుత్వ మెడికల్ కళాశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు : ఆర్‌జె

ప్రజాశక్తి-మదనపల్లె

డిఎస్సీ నియామకాలతో ఎపిలో టిడిపి కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని, గురువారం నియామక పత్రాలను డిఎస్‌సి ఉత్సవ్ కార్యక్రమంలో అందజేయడం ఓ సరికొత్త అధ్యాయమని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిఎస్‌సి నియామకాలతో ఎపిలోని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 2019 ఎన్నికల ముందు జగన్ మెగా డిఎస్‌సి నిర్వహిస్తామని హామీ ఇచ్చి, ఐదేళ్లు డిఎస్‌సి నిర్వహించలేక చేతులెత్తేశారని విమర్శించారు. గత వైసిపి పాలనలో కేవలం సచివాలయం, వాలంటీర్ ఉద్యోగాలకే పరిమితం అయ్యారని, అవి కూడా అనుకూలులకు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేస్తోంద న్నారు. డిఎస్‌సి నిర్వహణతో పాటు సూపర్‌సిక్స్ పథకాలను విజయవం తంగా కొనసాగించడం సిఎం చంద్రబాబు సమర్థ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ డిజిటల్ బుక్ యాప్ ద్వారా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన అధికారుల పేర్లు నమోదు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. జగన్ ఆర్థిక నేరస్తుడని, 12 సంవత్సరాలుగా బెయిల్‌పై తిరుగుతున్న ఏకైక రాజకీయ నాయకుడని ఎద్దేవా చేశారు. ఎపి లిక్కర్ స్కాం కేసులో జగన్, ఆయన కోటరి నాయకులపై ఉచ్చు బిగుస్తోందని, నేరం రుజువైతే జైలుకు వెళ్లక తప్పదని హెచ్చరించారు. అనంతరం మైనారిటీ అధికార ప్రతినిధి అన్వర్ బాషా మాట్లాడుతూ కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయని తెలిపారు. గత వైసిపి పాలన రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పరిస్థితులను చక్కదిద్దుతోందని పేర్కొన్నారు. టిడిపి కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలపై గతంలో బనాయించిన అక్రమ కేసులను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా కృషి చేస్తున్నారని, కార్యకర్తలకు సముచిత గౌరవం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, గండికోట గణేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, వేణుగోపాల్, శివకృష్ణ, రమణ, గోపాల్, కొండప్ప పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.జె.వెంకటేష్

ఎంపిడిఒను శాలువాలతో సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నూతన ఎంపిడిఒ అబ్దుల్‌షకూర్‌కు సన్మానం

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అబ్దుల్ షకూర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కృష్ణవేణి బదిలీపై వెళ్ల డంతో ఆమె స్థానంలో మదనపల్లిలో డిప్యూటీ ఎంపిడిఒగా విధులు నిర్వహి స్తున్న ఈయన పదోన్నతిపై బి.కొత్తకోట ఎంపిడిఒ బాధ్యతలు చేపట్టారు. శుక్ర వారం ఎంపిడిఒను ఎంపిపి లక్ష్మీనరసమ్మ, జడ్‌పిటిసి రామచంద్ర యాదవ్, వైస్ ఎంపిపి ఖాదర్‌వలి, సర్పంచులు, రుక్మిణి అమర్నాథ్ రెడ్డి, సాంబశివ, రమ ణ, చంద్ర, లక్ష్మీనారాయణ, ఎంపిటిసిలు రామసుబ్బారెడ్డి, సుబ్బయ్య నాయుడు, రమాదేవి, ఈశ్వరమ్మ, నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, ఎంఇఒ రెడ్డిశేఖర్, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వ యంతో ముందుకు సాగుతానన్నారు. అదేవిధంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

మలేరియాపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ

ప్రజాశక్తి-గాలివీడు

సమాజ భాగస్వామ్యం తోనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు జ్వరాలను నియం త్రించవచ్చని సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. జిల్లా మలేరియా అధికారి ఆదేశాల మేరకు గ్రామంలో ఫ్రైడే డ్రై డేలో భాగంగా స్థానిక పిహెచ్‌సి సిబ్బందితో కలసి డాక్టర్ ఆధ్వర్యంలో ఇంటింటి లార్వా సర్వే చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదమని అన్నారు. మలేరియాతో తీవ్రజ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిమ పోవడం, కీళ్లనొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాలలో కనిపిస్తాయి. వ్యాధి లక్షణాలను బట్టి రక్తపరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉందని తెలిపారు. నివారణా చర్యలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవాలన్నారు. పందులను గ్రామానికి 5కి.మీ దూరంగా ఉంచాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. .నీటి నిల్వలు పై మూతలు ఉంచాలి. దోమతెరలు వాడాలి .కిటికీలకు మెష్ కొట్టించాలి. ప్రతీ రోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున, ఎంఎల్‌హెచ్‌పి షేక్ నయాజ్‌బాషా, లక్ష్మీదేవి, ఎస్.కళావతి, సులోచన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి-కలికిరి

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకుంటారని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్యలక్ష్మి విద్యా ర్థులకు సూచించారు. డాక్టర్ వైఎస్‌ఆర్ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం పేరెంట్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.మంజుల ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చెడు దారిన పడకుండా మంచి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ 2025-26 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ ఉద్యాన పాలిటెక్నిక్ కలికిరి కళాశాల గురించి, పూర్వ విద్యార్థులు సాధించిన విజయాల గురించి వివరి ంచారు. కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. అనం తరం ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు కెవికె కో-ఆర్డినేటర్ మంజులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, అగ్రికల్చర్ పాలిటెక్నిక్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్ : ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించడమే రైతులకు లాభదా యకమని జెడిఎ శివనారాయణ అన్నారు. శుక్రవారం రాయచోటి డిడిఎ ఆఫీసులో ప్రకృతి వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందవచ్చ న్నారు .మట్టిసారం పెంపొందించి ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. డిపిఎం వెంకట మోహన్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం పౌరులందరికీ ఎంతో శక్తివంతమైన సాధనమని, ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను తీసుకువస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించరూ..!

- ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

ప్రజాశక్తి-సుండుపల్లె

మండలంలోని సుండుపల్లె గ్రామపంచాయతీలో తొట్టిహరిజ నవాడకు చెందిన మహిళలు తాగునీటితో ఇబ్బందులు పడుతున్నామని శు క్రవారం ఖాళీ బిందెతో రోడ్డుపైకి వచ్చి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటిన్నర నెలరోజులుగా నీటి సమస్యతో ఇబ్బం దులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీరు కోసం, నిత్యావసరాలకు, పశువులకు నీరు లేక అవస్థలు పడుతు న్నామని వాపోయారు. ఎంపిడిఒ సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినా సమస్యకు పరిష్కారం కాలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి కోసం ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నామని, నీటి కోసం చాలా కష్టపడాల్సి వస్తోం దన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్కీం బోరుకు మరమ్మతులు చేయించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని లేకుంటే ఆందోళన చేపడతామన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

శరవేగంగా బొద్దిపల్లి రహదారి నిర్మాణ పనులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

స్థానిక పట్టణ పరిధిలోని బద్దిపల్లి హౌసింగ్ కాలనీకి తాత్కాలిక రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు తాత్కాలిక రహదారి నిర్మాణ పనులను శుక్రవారం నగర పంచాయతీ కమిషనర్ జివి.పల్లవి,అర్బన్ హౌసింగ్ జియా ఫుజైల్, హౌసింగ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ అలీఖాన్ పర్యవేక్షించారు. ఇదివరకు లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. తాత్కాలిక రహదారి నిర్మాణంతో రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేదు. బద్ది పల్లి హౌసింగ్ కాలనీలో రోడ్లు, కరెంటు, నీటి సౌకర్యం అన్ని ఏర్పాట్లు ఉన్నా యని లబ్ధిదారులు పూర్తిస్థాయిలో గృహాలు నిర్మించుకోవచ్చని అధికారులు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలు పూర్తిస్థాయిలో నిర్మిం చాలని కమ్మి, సిమెంటు పూర్తిస్థాయిలో నిలువ ఉన్నాయన్నారు. సకాలంలో లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో బిల్లులు కూడా మంజూరు చేస్తున్నామని, ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.

బద్దిపల్లి లేఅవుట్‌లో పనులు పర్యవేక్షిస్తున్న కమిషనర్, హౌసింగ్ అధికారులు

టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ మాలతి

మార్కెట్‌యార్డును సందర్శిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డైరెక్టర్లు

ప్రజాశక్తి-కలికిరి

టమోటా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మండి యజ మానులకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మాలతీ సూచించారు. శుక్రవారం కలికిరి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు టమో టా మార్కెట్ యార్డ్‌లో వేలం ప్రక్రియను పరిశీలించారు. రైతులకు ఎటు వం టి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మండి యజమానులు రైతులు పట్ల న్యాయ బద్ధంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. పారదర్శకంగా వేలం నిర్వహించే విధంగా రైతులకు సరైన ధర అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మాలతీ మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వచ్చిన రైతులు ఎటు వంటి ఇబ్బందులు ఎదుర్కోరాదని, వారికి తగిన మద్దతు అందేలా మండి యజ మానులు వ్యవహరిం చాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే రైతులు నేరుగా కమిటీకి తెలియజేయాలని, రైతు లకు మెరుగైన సదుపాయాలు కల్పి స్తామని చెప్పారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్‌వర్మ, రాంబాబు పాల్గొని రైతుల అభివృద్ధికి మార్కెట్ కమిటీ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలి పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకర్‌రెడ్డి, మండి యజమానులు, రైతులు పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులతో మెరుగైన ఆదాయం

- కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల

ప్రజాశక్తి-కలికిరి

విలువ ఆధారిత ఉత్పత్తులతో మెరుగైన ఆదాయం లభిస్తుందని కెవికె కో-ఆర్డినేటర్ డాక్టర్ మంజుల రైతులకు సూచించారు. శుక్రవారం కెవికె కలికిరిలో విలువ ఆధారిత ఉత్పత్తులపై ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జిల్లాలో పండే వ్యవసాయ ఉద్యాన పంటలతో విలువ ఆధారిత ఉత్పత్తుల వలన అధిక ఆదాయం పొందవచ్చునని, కృషి విజ్ఞాన కేంద్రంలో తయారుచేసిన 30 రకాల గింజలతో మల్టీ గ్రైన్ పౌడర్, ఇన్‌స్టంట్ ఉలవచారు మిక్స్, కోకో బ్లాసం హెయిర్ ఆయిల్‌ను తయారు చేయు విధానం, మన ఆరోగ్యంలో ఇలాంటి ఉత్పత్తుల ప్రాముఖ్యతను వివరించారు. సేంద్రియ పద్ధతులలో పండించిన పంటలను వాడి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందడంతో పాటు ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తద్వారా ఎక్కువ ఆదాయాన్ని ఆర్జిం చవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యాన పంటలైన మామిడి బొప్పాయితో క్యాండీ, టమాటాతో పచ్చళ్ళు, కొబ్బరితో కొబ్బరిపాలు, డెసికేటెడ్ కోకోనట్ పౌడర్ తయారు చేసు కోవచ్చని సూచించారు. మునగ ఆకులతో విలువ ఆధారిత ఉత్పత్తి అయిన ఇన్ స్టంట్ మునగ పౌడర్ తయారీ విధానాన్ని మహిళలకు వివరించారు. డాక్టర్ వై పీరు సాహెబ్ మాట్లాడుతూ, వందశాతం ఆర్గానిక్ పద్ధతులతో పండించిన వేరుశనగతో వేరుశనగ నూనె, చిరుధాన్యాలతో వివిధ రకాల అల్పాహారాన్ని తయారీ గురించి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతో కెవికెలోఆర్గానిక్ పద్ధతులతో పండించిన వేరుశెనగతో చిక్కీలు , వేరుశనగ బూంది, వేరుశనగ నూనె, కందిపప్పుతో కందికారం పొడి మొదల గునవి ప్రయోగాత్మకంగా తయారు చేశారు. కార్యక్రమంలో 20 మంది గ్రామీణ మహిళలు కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కల్పిస్తున్న కెవికె శాస్త్రవేత్తలు

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ

కలకడ : అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ భానుప్రసాద్

ప్రజాశక్తి-కలకడ

పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం నిర్వహిం చినట్లు ఎంపిడిఒ భానుప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ పంచాయతీ సూచికకు సంబంధించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మాన్ని మాస్టర్ ఫైనల్‌గా నాయకులు సుబ్రహ్మణ్యం వ్యవహరించారని చెప్పారు. గ్రామపంచాయతీలు అన్నీ కూడా ఐక్య సమితి నిర్దేశించిన 17 లక్ష్యాలు, సుస్థిరబివృద్ధి లక్ష్యాలు సాధించాల్సిన బాధ్యత అన్ని గ్రామ పంచాయతీల మీద ఉందన్నారు. ఈ 17 స్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో భాగంగా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ 9 థీమ్స్ ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. ఈ తొమ్మిది థీమ్స్‌కి సంబంధించి ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీల నుంచి వెరిఫికేషన్ చేసి వాటి స్కోర్ ఆధారంగా గ్రామ పంచాయతీలకు ప్రైజ్ మనీ డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున రాబోయే సంవత్సరానికి సంబంధించి అన్ని గ్రామ పంచాయతీలు ఉత్తమ పనితీరు ఆధారంగా వారి యొక్క గ్రేడ్లు నిర్ణయించి, మార్కులు కేటాయించి వాటి ప్రకారం గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలి పారు. ఉత్తమగ్రేడ్లు సాధించి మంచి పనితీరు కనపరచాలని గ్రామపం చాయతీలో జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఆయన కోరారు. జరిగింద న్నారు.శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు తహశీల్దార్ మహేశ్వ రిబాయి, ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్ర మంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ భానుప్రసాద్ **గాలివీడు:** గ్రామపంచాయతీ పురో గతి సూచి క పైన సర్పంచులు, ఎంపిటిసి అభివృద్ధి పెంపొందిం చుకోవాల్సిన అవ సరం ఎంతైనా ఉన్నదని ఎంపిడిఒ కె .చంద్రమౌళీశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ సభాభవనంలో సర్పంచులు ఎంపి టిసిలకు ఒకరోజు శిక్షణ కార్య క్రమం ఏర్పాటు చేశారు. మహాత్మగాంధీ, అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామాలలో పేదరికం లేని మెరు గైన జీవనం, ఆరోగ్యకరమైన గ్రామం, నీటి సమృద్ధి గల గ్రామం, పరిశుభ్రమైన, పచ్చ దనం గల గ్రామం స్వయం సమృ ద్ధి, సదుపాయాలు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఎంఒటిలు వెంక టేశ్వర బి.నాగమల్లయ్య సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **రామాపురం:** గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఎంపిడిఒ జాషువా పేర్కొ న్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో శుక్రవారం సచి వాలయ కార్యదర్శులకు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు పంచాయతీ పురో గతి సూచిక వర్షన్ 2.0 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో 2025-26మౌలిక సదుపా యాలపై అభివృద్ధి తదితర అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసుకో వడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రణాళికలు సిద్ధం చేసుకునేటప్పుడు పంచాయతీలో లభిస్తున్న వనరులు తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని పాల్గొన్నారు 13 పంచాయతీల సచివాలయ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** పేదరికం లేని సమాజం పంచా యతీ పురోగతి సూచిక కార్యక్ర మం లక్ష్యమని ఎంపిడిఒ థామస్‌రాజ్ పేర్కొ న్నారు. ఎంపిడిఒ కార్యాల యంలో సర్పం చులు, ఇంజనీరింగ్, డిజిటల్ అసి స్టెంట్లు, పంచాయతీ కార్య దర్శులకు పిఎఎల్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అభివృద్ధి ప్రణాళికలు,సుపరిపాలన,సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన వంటి అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు.ఆరోగ్యం, నీటి సరఫరా,పచ్చదనం-పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.

రామాపురం : మాట్లాడుతున్న ఎంపిడిఒ జాషువా

జలహారతి ఇస్తున్న జగన్‌మోహన్‌రాజు

కూటమి పాలనలో ప్రతి చెరువు నిండుకుండ : 'చమర్తి'

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని గుర్రప్పగారిపల్లి పంచాయితీలో ఉన్న పాలంచెరువు, దేవదాసి చెరువుకు శుక్రవారం జలహారతి రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. వీరబల్లిలో భూములు దోచుకోవడం పై ఉన్న శ్రద్ధ చెరువులకు కాలువలు నిర్మించడం వైసిపి నాయకులకు లేకపోయిందని విమర్శించారు. కూటమిపాలనలో అన్ని చెరువులు నింపుతున్న ఘనత మాదే అన్నారు. చెరువులు కాలువలు పూడ్చి రియల్ ఎస్టేట్ చేసే మీరెక్కడ, చెరువులకు కాలువలు తయారుచేసి నీరుస్తున్న మేమెక్కడ అన్నా రు.మండలంలో ప్రతి చెరువును అభివృద్ధి చేసి ప్రతి ఎకరానికి అందిస్తామ న్నారు. ప్రతి చెరువును, కుంటలకు నీరు ఇచ్చే బాధ్యత మాదేనన్నారు. రాజకీయం కోసం, అక్రమార్జన కోసం చెరువులను ఆదాయ మార్గాలుగా వైసిపి నాయకులు ఎంచుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో చెరువులను రైతుల కల్పవృక్షంగా మారుస్తున్నామని చెప్పారు. వైసిపి నాయకుల స్వార్థం కోసం రాజం పేట ప్రజల ఆశా కిరణం అన్నమయ్య డ్యామ్ ను కూడా పొట్టన పెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, కల్లూరి రామ్మోహన్ రెడ్డి, ఉమామహేశ్వరరాజు, దేవదాసి చెరువు నీటి సంఘం ఛైర్మన్ వై చర్మన్ కమిటీ మెంబర్లు, మహిళా అధ్యక్షులు నాగసుబ్బమ్మ, మాజీ సర్పంచ్ వెంకటరమణ, జయరామ్‌యాదవ్, రమేష్, వెంకటేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నేడు వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-బి.కొత్తకోట :వైసిపి అధ్యక్షులు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పుంగ నూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9-30 గంటలకు సదుం మండలం, యర్రాతివారిపల్లిలో పుంగనూరు నియోజ కవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగునని తంబళ్లపల్లి నియోజవర్గ బూత్ కమిటీ అధ్య క్షుడు రెడ్డిహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరవుతారన్నారు. రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నియోజ కవర్గ సమన్వయకర్తలు పాల్గొంటారని పేర్కొ న్నారు. వైసిపిలో నూతనంగా ఎన్నికైన కమిటీల అధ్యక్షులు, సభ్యులతో సహ వైసిపి కార్యకర్తలు, ఎంపిపిలు, జడ్‌పి టిసిలు, మున్సిపల్‌చైర్మన్, నాయకులు పాల్గొనిజయప్రదం చేయాలన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న కుషావతినది

పరవళ్లు తొక్కుతున్న కుషావతి నది

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని అరవీడు పంచాయతీ కొత్తపల్లి వద్ద ఉన్న కుషావతి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరవళ్లు తొక్కుతోంది. డ్యామ్ నిండి పోయి నీరు మొరవ పారుతోంది. గ్రామంలో వెయ్యి ఎకరాల వరకు రైతులు వరి పంటను సాగుకు, పశుగ్రాసం తీరే అవకాశం ముందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి, గాండ్లపల్లి, కసిరెడ్డిగారిపల్లి, రెడ్డివారిపల్లి, కూర్మయ్య గారిపల్లి, మంచాని వారిపల్లి, నడింపల్లి, శ్రీనగర్ కాలనీ పల్లెలకు చెందిన వరి పొలాలన్నీ పండిం చనున్నారు. కుషావతి రిజర్వాయర్ ద్వారా వరి పొలాలను సాగు చేసుకోవచ్చని, నది లో వెళ్తున్న మొరువనీటి ద్వారా అటు బోరు బావులకు నీటి శాంతంగా పెరిగి పశువులకు నీరు సమృద్ధిగా లభిస్తుందని పేర్కొన్నారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి - నందలూరు

శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వరోజు శుక్రవారం రాత్రి తోటోత్సవం, మోహిని అలంకారంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం పురోహి తులు బండాత్మకూర్ శివకుమార్ శర్మ, ఆధ్వ ర్యంలో పంచా మృతాభిషేకం, చండీ పారా యణం, నిర్వహించారు. సాయం త్రం మహిళలు సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అధ్యక్ష, కార్య దర్శులు యంబలూరు నరసింహ స్వామి, మాకం వెంకట కుమార్, చలపాటి నరసింహ శ్రేష్టి, సెక్రెటరీ గెలివి నాగ సురేంద్ర కుమార్,ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మోహిని అలంకారంలో శ్రీ వాసవికన్యకా పరమేశ్వరిదేవి

వాల్మీకిపురం: మండలంలోని గండబోయనపల్లి కోటలో శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో ఐదవ రోజు శుక్రవారం శ్రీ సత్యమ్మ తల్లి మహాలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ఉదయం సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చన, అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించడంతో భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి సత్యనారాయణ రెడ్డి, సద్దల చక్రపాణి, ప్రభాకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, రమేష్, చంద్రశేఖర్, చిన్నపురెడ్డి, హరి, సర్పంచ్ గుర్రప్ప, పూజారి ఉత్తన్న, భక్తులు, కొత్త కురవపల్లి గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చేనేత కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అప్పుల బాధతో చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం చోటు చేదుకుంది. మృతుని కుటుంబ సభ్యుల కథనం మేరకు..ములకలచెరువు మండలం, మద్దినాయనిపల్లి పంచాయతీ, గుంగి వారిపల్లెకు చెందిన నరసింహులు(38) గత కొంతకాలంగా మదనపల్లె చౌడేశ్వరి నగర్‌లో చేనేత మగ్గాలు నేసేవాడు. భార్య, ఇద్దరు పిల్లలుతో మదనపల్లి అద్దె ఇంట్లో జీవనం సాగించేవాడు. కొంతకాలంగా కుటుంబ అవసరాల నిమిత్తం అప్పులు చేయడం వాటిని తీర్చలేక అధికం అయ్యాయి జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమిం చడంతో108 వాహనంలో తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆర్థిక సమస్యలతో యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం నిమ్మనపల్లి మండలంలో జరిగింది. బాధితుడి కుటుంబ సభ్యుల కథనం మేరకు.. నిమ్మనపల్లె మండలం, బాలినా యుని పల్లె పంచాయ తీ, గొల్లపల్లికి చెందిన మల్లికార్జున కుమారుడు ప్రభు టాటా ఎస్ ఆటో డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం చేసుకునేవాడు. గతకొంతకాలంగా పని మానేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో జీవితంపై విరక్తి చెంది, పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమింగా ఉండ డంతో తిరుపతికి రెఫర్ చేశారు. ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన శుక్రవారం కురబలకోట మండ లంలో జరిగింది. ముదివేడు పోలీసుల కథనం మేరకు.. మదనపల్లె పట్టణం, అమ్మ చెరువుమిట్ట, వైయస్సార్ కాలనీకి చెందిన దినేష్, రామకృ ష్ణఅంగళ్లు సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో సర్టిఫికెట్లు తెచ్చుకో వడానికి ద్విచక్రవాహనంలో వెళ్లారు. అక్కడ పని ముగించుకుని తిరిగి ఇద్దరూ ఇంటికి బైక్‌లో బయల్దేరారు. మార్గ మధ్యంలోని అంగళ్లు వద్ద మరో బైక్ వీరిని ఢీకొనడంతో విద్యార్థులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే బాదిత విద్యార్థులను 108 లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో డాక్టర్లు వారిని తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

గాయపడిన విద్యార్థి

లారీ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండల పరిధిలోని జగనన్న కాలనీ సమీపంలో శుక్రవారం సాయ ంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాము అనే వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ, వడ్డేపల్లికు చెందిన రాము తన కుమారుడు జగదీష్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో బయలుదేరి జగనన్న కాలనీ సమీపానికి రాగానే ముందు వైపు బైక్‌ను ఆపి ఫోన్‌లో మాట్లాడుతుండగా వెనుక వైపున వచ్చి మోటార్ సైకిల్ ఢీకొనడంతో వాహనం అదుపుతప్పి రాము కింద పడ డంతో కడప వైపు నుంచి వచ్చిన లారీ రాముపై వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనలో జగదీష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు తెలిపారు.